నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

బుధవారం 25 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 25, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు PAGES : 16

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీజేపీలో అసంతృప్తి తారస్థాయికి చేరింది. ఇక్కడి నుంచి టికెట్ ఆశించిన ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి బీజేపీ అధిష్టానం ఇటీవల ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితాలో అవకాశం దక్కలేదు. దీంతో బీజేపీలో లావాదేవీలతోనే టిక్కెట్లు ఖరారైనట్లు ఆయన వర్గం ఆరోపిస్తోంది. 2014లో వరంగల్ తూర్పు నుంచి పోటీ చేసిన రావు పద్మకు ప్రస్తుతం పశ్చిమ టికెట్ కేటాయించడంపై ఆయన అనుచరులు మండిపడుతున్నారు. ఐదేండ్లుగా పలు కార్యక్రమాలతో పార్టీ శ్రేణులను ఏకం చేసినప్పటికీ అవకాశం దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న రాకేశ్‌రెడ్డి తన అనుచరుల అభీష్టం మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. త్వరలోనే ఆ పార్టీ ముఖ్య నేతలతో సమావేశాల తర్వాత నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు.

*- వరంగల్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



తొలిజాబితాలో అవకాశం దక్కని ఏనుగుల రాకేశ్‌రెడ్డి

# పశ్చిమ బీజేపీలో అసంతృప్తి గళం

- అధిష్టానంపై తీవ్ర ఆగ్రహంతో ఆయన అనుచరులు
- గెలుపు ప్రాతిపదికన ఇవ్వలేదంటూ మండిపాటు
- ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని యోచన
- ముఖ్య నేతల సమావేశాల తర్వాత వెల్లడించే చాన్స్

IV



వరంగల్‌లోని ఉర్సు రంగలీల మైదానంలో జన సందోహం

# జిగేల్.. జిగేల్

- అట్టహాసంగా సాగిన రామ్‌లీల
- పలుచోట్ల 'రావణాసుర' దహనం
- ఆకాశంలో తారాజువ్వల కనువిందు
- అలరించిన కళాకారుల ఆటపాటలు
- జనంతో కిక్కిరిసిన మైదానాలు
- ఆలయాల్లో జమ్మి చెట్లకు, ఆయుధ పూజలు
- వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర
- దేవీనవరాత్రోత్సవాలు పరిసమాప్తం

- మధ్య పేజీలో

## మిన్నంటిన దసరా వేడుకలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దసరా వేడుకలు అంబరాన్నంటాయి. రామ్‌లీల కార్యక్రమాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పలుచోట్ల రావణాసుర ప్రతిమలను దహనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి. తారాజువ్వల వెలుతురులో మైదానాలన్నీ మిరుమిట్లు గొలిపాయి. విజయదశమి వేడుకల్లో భాగంగా ఆలయాలు, వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన జమ్మిచెట్ల వద్ద పూజలు చేశారు. పాలపిట్ట దర్శనం అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుని.. అలయ్‌బలయ్ తీసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో సిబ్బంది ఆయుధ పూజ చేశారు. పర్వతగిరిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్‌లో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ రామ్ లీలాను ప్రారంభించగా, తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన జనంతో వరంగల్ నగరంలోని మైదానాలు కిక్కిరిశాయి. దేవీనవరాత్రోత్సవాలు పరిసమాప్తం కాగా చివరి రోజు దుర్గాదేవి శోభాయాత్ర వైభవంగా నిర్వహించి నిమజ్జనం చేశారు.

*- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 24*



దహనమవుతున్న రావణ ప్రతిమ

# ప్రజా ఆశీర్వాద సభను సక్సెస్ చేయండి

- సభకు ఏర్పాట్లు త్వరగా చేయండి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఈనెల 27న రానున్న సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే అరూరి రమేశ్‌తో కలిసి భట్టుపల్లి ఎస్సార్ కాలేజీ మైదానం పరిశీలన
- సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ వివరాలపై ఆరా

12లో



ప్రజా ఆశీర్వాద సభాస్థలిని పరిశీలిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చిత్రంలో ఎమ్మెల్యే అరూరి రమేశ్

## కనులపండువగా తెప్పోత్సవం

- భద్రకాళీ చెరువులో హంసవాహనంపై అమ్మవారి ఊరేగింపు
- వైభవంగా భద్రకాళీ, భద్రేశ్వరుల కల్యాణోత్సవం
- ఆలయంలో దేవీ శరన్నవరాత్రులు పరిసమాప్తం

12



భద్రకాళీ చెరువులో హంస వాహనంపై భద్రకాళీ అమ్మవారి ఊరేగింపు

## దసరా పండుగ వేళ విషాదం

- ఈతకు వెళ్లి చెక్‌డ్యామ్‌లో మునిగి ఇద్దరి మృతి
- నడికూడ మండలం నార్లాపూర్‌లో ప్రమాదం
- మృతులిద్దరూ అన్నదమ్ములు
- వరికోల్ గ్రామంలో తీవ్ర విషాదం

IV